నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

మందుల షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బాల సముద్రంలోని జనతా ఫార్మసీలో సోమవారం ఔషధ నియంత్రణ తనిఖీఅధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా అధిక ధరలకు విక్రయిస్తున్న ముప్రియోసిన్ మందులు పట్టుకున్నారు. ప్రజలకు అధికధరలకు ఈ మందులను విక్రయిస్తున్నారని ఇది మిస్ బ్రాండెడ్‌గా కూడా గుర్తించి అధికారులు ఈ దాడులు నిర్వహించారు. అనంతరం ఎడిఎంఆర్ కేస్ నమోదు చేశారు. ఔషధ నియంత్రణ ఏడీ వరంగల్ డాక్టర్ జి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ రూ.6270లు అని అధికారులు తెలిపారు. నమూనా తదుపరి విశ్లేషణ కోసం డిసీఎల్ హైదరాబాద్ కు పంపిం చడం జరిగిందని డాక్టర్ జి.రాజ్యలక్ష్మి తెలిపారు.

ఈ దాడుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమ కొండ అండ్ విజిలెన్స్ ఆఫీసర్ జన్ను కిరణ్ కుమార్, డీఐ అరవింద్ కుమార్‌రెడ్డి, ఔషధ నియంత్రణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖ గృహప్రవేశం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మంగళవారం కుటుంబ సమేతంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోకి అడుగుపెట్టారు. మంత్రి కొండా సురేఖ, మురళీ దంపతులు, వారి కూతురు సుస్మిత పటేల్ (చిట్టక్క), అల్లుడు అభిలాష్, మనవరాలు శ్రేష్ఠ పటేల్, మనవడు శ్రీయాన్ష్ మురళీ కష్ణ పటేల్ సమేతంగా గహ ప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి సురేఖ దేవుడి ప్రతిమలను అలంకరించి, గడపను పూజించారు. ఎప్పటిలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.

దర్గా పీఠాధిపతిని కలిసిన కడియం శ్రీహరి, కావ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రంజాన్ మాసం సందర్భంగా కాజీపేట దర్గా పీఠాధిపతి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషాను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య దంపతులు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు మంగళవారం కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య మద్దత్తు ఇవ్వాలని కోరారు.

మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని స్వయంకషి మహిళా సొసైటీ వద్ధాశ్రమంలో మంగళవా రం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ-మురళీ దంపతుల మనవడు కొండా శ్రీయాన్స్‌పటేల్ జన్మదిన సందర్భంగా స్వయంకషి మహిళా సొసైటీ వృద్ధా శ్రమంలో కేక్‌కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ తీగల శుభ కాంగ్రె స్ నాయకులు వరుణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-దామెర



మండలంలోని మంచిర్యాలకు చెందిన మహమ్మద్ తాజ్ గత మూడురోజుల క్రితం దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులకుర్తి గ్రామంలో పెయింటింగ్ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తన మొబైల్ ఫోన్ పోయిందని గ్ర హించి దామెర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయ గా దామెర ఎస్సై కొంక అశోక్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అతని మొబైల్ ఫోన్‌ట్రేస్ చేసి ఫిర్యాదు దారుకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగించి ఉదారతను చాటుకున్న యువకుడు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ చౌరస్తాలో దొరికిన సెల్ ఫోన్ ను నిజాయితీగా పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అప్పజెప్పిన మామిడి గోపాల్ ఇతనికి చెమాన్ దగ్గర పూజ స్టోర్ దుకాణదారుడు అతను పనిమీద వెళుతుండగా వరంగల్ చౌరస్తాలో రోడ్డు మీదపడి ఉన్న సెల్‌ఫోన్‌ని చూసి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో నిజాయితీగా బ్లూ కోల్ట్ సిబ్బంది రాజయ్య కు అప్పజెప్పారు.

మండిబజార్ చెందిన ఒకఅ మ్మాయి బీటెక్ స్టూడెంట్ ఆటోలో తన సెల్ మర్చిపోగా ఆటోనుండి సెల్ ఫోను వరంగల్ చౌరస్తాలో కింద పడిపోగా అది గోపాల్‌కి దొరికింది. ఆ ఫోను ఆ అమ్మాయి రీసెంట్ గా రూ. 24 వేలకు కొన్నదని తెలిపింది. తర్వాత అమ్మాయికి ఇంతేజార్‌గంజ్ పోలీసులు అప్పగించారు.

పేద ముస్లీంలకు రంజాన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లోని 60 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సరుకులతో కూడిన కిట్లను ఇమ్దాద్ హెల్పిం గ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. 25 మంది నిరుపేద ముస్లిం మహిళలకు చీరలను కూడా అందజేశారు. ప్రతి రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని నిరుపేద ముస్లింలు సంతో షంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఏటా ఈ కిట్లను అందజేస్తు న్నామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్దాద్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు ఎండి.నవాజ్ అహ్మద్, ఎస్కే హాషాం, షబ్బీర్, మున్వర్, ఖలీల్, హఫీజ్, నూరొద్దిన్‌లు పాల్గొన్నారు.



ఘనంగా క్రోధ నామ సంవత్సర ఉగాది వేడుకలు









నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామా ల్లో ప్రజలు మంగళవారం ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు. శాయంపేటలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర ఆ లయ సముదాయాల్లో శ్రీ మత్స్య గిరిస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించి, భక్తులకు ఉగాది పచ్చడి ని అందజేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షప తి, భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లోని ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. శాయంపేట మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులకు ఉగాది పచ్చడి, పూర్ణాలను పంచిపెట్టారు.

దామెర : మండలంలోని ఊరుగొండ, దామెర, ఒగ్లాపూర్, పసరుగొండ, సింగరాజు పల్లి, వెంకటాపూర్ ,పులకుర్తి ,దమ్మన్నపేట దుర్గంపేట మొదలైన అన్ని గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఉగాది క్రోధి నామ సంవత్సరమును జరుపుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడిని సేవించి వేద పండితులు దేవాలయాలలో బోధించే పంచాంగ శ్రవణాన్ని కొత్త సంవత్సర ఆదాయ వ్యయ గ్రహచార రాశి ఫలాల గురించి ప్రజలు తెలుసుకుని ఆనందపడుతూ కొత్త సంవత్సరంలోకి నూతన ఆశయాలతో సంతోషిస్తూ ఉగాది పండుగను జరుపుకున్నారు.

ఆత్మకూరు : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంతో పాటు గ్రామంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం తెలుగు సంవత్సరాది శ్రీకోధి నామఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పండగ సందర్భంగా గ్రామాల్లో లోగిల్లీ మామిడి తోరణాలతో కళకళలాడాయి. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కేశవమూర్తి, మాధవమూర్తిలు పంచగ పఠనం చేశారు. అనంతరం ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇళ్లలో షడురుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చళ్లను సేవించి తీపి వస్తువులతో ఇళ్లలో ఉగాది వేడుకలను నిర్వహించుకున్నారు. నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం,శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, గుండ్లపల్లి, అలంకానిపేట, తూపనపల్ల అప్పరావుపేట, రెడ్లవాడ తోపాటు ఆయా గ్రామాల్లో పంచగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు, అర్చకులు, డైరెక్టర్లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

జనం లేక ఉపాధి కార్యాలయం వెలవెల

- కళ తప్పిన జిల్లా ఉపాధి కార్యాలయం
- ఉద్యోగ కల్పన లో వెనుకబాటు
- కార్డుకోసం దరఖాస్తు చేయడానికి అనాసక్తి



నవతెలంగాణ-వరంగల్

జిల్లా ఉపాధి కార్యాలయం ఒకప్పుడు పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వెంటనే జిల్లా ఉపాధి కార్యాలయంలో ఎంప్లాయిమెంట్ కార్డుకోసం జిల్లా ఉపాధి కార్యాలయంలో నమోదు చేసు కొనుటకు ఉదయం 8 గంటల నుండి కార్యాలయం ఎదుట బారులు తీరేది. అన్ని ధృవీకరణపత్రాలు సరి చూసు కొన్న తర్వాత అధికారులు సుమారు 3గంటలకు ఎంప్లాయిమెంట్ కార్డుచేతికి అందగానే ఉద్యోగం వచ్చినంత ఆనందం వెలువడేది. అప్పట్లో ఎంప్లాయిమెంట్‌కార్డ్ సర్వీస్ ప్రకారం కొన్నిఖాళీగా ఉన్న ఉద్యోగాలను అప్పటి ప్రభుత్వం భర్తీ చేసేవారు. అందువల్ల ఉద్యోగార్థులు ఎంప్లాయిమెంట్ కార్డు తీయడం కోసం ఉపాధి కార్యాలయం ఎదుట జనం బారులు తీరేవారు. ఈ కార్యాలయంలో ఒక రకమైన సందడి ఏర్పడడం వల్ల జనం ఎక్కువగా ఉండడం వల్ల కార్యాలయం కళకళలాడేది. కానీ నేడు ఆధునీకరమైన టెక్నాలజీతో రావడం ఒక ఎత్తు అయితే ఇటీవల కాలంలో ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా సర్వీసును బట్టి ఉద్యోగాలు ఇచ్చే అవకాశాలు లేకపోయేసరికి, చాలామంది కార్డు తీసుకోవడానికి ఉద్యోగార్థులు అనాసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పటి వలేకాకుండా ప్రస్తుత పరిస్థితుల్లో ఆధునీకరణ టెక్నాలజీ అభివృద్ధి చెందడం వల్ల ప్రజసేవలను సులభతరం చేయడం కోసం ప్రభుత్వం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సేవ, మీసే వ కేంద్రాల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకొన్న వారికి ఎంప్లాయిమెంట్ కార్డ్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించింది. కారణమేదైనప్పటికీ కార్యాలయంకు కనీసం నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్‌కార్డు నమోదు చేసుకోవడానికి రాకపోవడంతో జిల్లా ఉపాధి కార్యాలయం నిర్మానుష్యంగా తయారైంది.

ఇదిలా ఉంటే ప్రస్తుత తరుణంలో ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు వివిధ ప్రైవేట్ రంగసంస్థలు జిల్లా ఉపాధి కార్యాలయం ఆశ్రయించడం వల్ల జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళాలు అప్పుడప్పుడు నిర్వహిస్తూ ప్రైవేట్ రంగంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో ఉపాధి కార్యాలయం సేవలు అమోఘమని చెప్పవచ్చు. అదేవిధంగా వివిధ దేశాల లోకి వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకునే వారు కూడా జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నవారు లేకపోలేదు.ఒక వైపు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పన కోసం మరొక వైపున విదేశాల్లో వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకునే వారికి మాత్రం కొంత ఊరట నిస్తుంది.

గతంలో జిల్లా ఉపాధి కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సుమారు మూడేళ్లు దాటిన తరువాత మళ్లీనమోదు చేసుకోవాల్సిన అవసరం ఉండేది. అలా కార్డును రెన్యువల్ చేసుకోవడం ద్వారా చాలామంది కార్యాలయానికి వచ్చేవారు. కార్డు గడువు పూర్తిఅయిన ఆరు నెలల లోపు రెన్యువల్ చేసుకునేందుకు వీలు కల్పించేది లేకుంటే ఎంప్లాయిమెంట్ కార్డు పరిగణలోకి తీసుకోక పోయేది. అందువల్ల కార్డుదారులు కొంత మంది నష్టపోయిన వారు కూడా ఉన్నారు.

ప్రస్తుతం పరిస్తుల్లో ఎంప్లాయ్ మెంట్ కార్డు సర్వీస్‌ను బట్టి ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగాలు కల్పించడం లేదు.అదేవిధంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అభివద్ధి చెందడం వల్ల కార్యాలయంకు వచ్చి దరఖాస్తు చేసుకొనే అవకాశం లేకుండా పోవడంతో ఎక్కడ అయిన దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని, 58 ఏండ్ల వరకు మళ్ళీ ఎంప్లాయ్ మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదు.

ఇది ఇలా ఉన్న ప్పటికీ ఉపాధి కార్యాలయం నుంచి గతంలో ఉన్న రీతిగా ప్రభుత్వం నుండి ఎంప్లాయ్ మెంట్ సర్వీస్ ఎక్కువ ఉన్న వారికి కొన్ని ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించితే, చాలా మంది దరఖాస్తులు చేసుకోవడం తో పాటు కొంత మంది నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు దొరికేదని పలువురు అనుకునే వారు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వాలు ఎంప్లాయ్ మెంట్ కార్డు సర్వీస్‌ను బట్టి కొన్ని ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉండేమో అని అనుకునేవారు లేకపోలేదు.

అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీ క్రోధినామ ఉగాది ఉత్సవాలు



నవతెలంగాణ-హనుమకొండ

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని హంటర్ రోడ్‌లోని అభయాంజనేయస్వామి దేవాలయంలో ఉగాది వేడుకలను కాలనీవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మార్త రాజేందర్, కాలనీ ప్రముఖులు గాలి విద్యాసాగర్, సంపత్‌రావు, రవీందర్‌రావు, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ

శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం హనుమకొండ హంటర్‌రోడ్‌లోని ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో పంచాంగశ్రవణం కార్యక్రమం అపార్ట్‌మెంట్ అసోసియేష న్ ఆధ్వర్యంలో జరిగింది. పంచాంగ సిద్దాంతి శ్రీ కష్ణ శర్మ దేశ, కాల, వివిధ రాశల వారికి ఈ సంవత్సరంలో ఆదాయ వ్యయాలు,రాజ పూజ్యాలు,తదితర ఫలాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ కాలనీ అధ్యక్షులు శ్రీధర్‌రావు, ప్రకాష్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అపార్ట్‌మెంట్ లోని ఫ్లాట్స్ ఓనర్స్ అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కోశాధికారి సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వికసించిన చిన్‌కాక్టస్

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వన ప్రేమికుడు కోమనేని రఘు ఇంటి ఆవరణలోని ప్రకతి వనంలో సోమవారం ఉదయం చిన్‌కాక్టస్ (జిమ్నోకాలిసియం జాతి) పుష్పం వికసించింది. ఈ మొక్క దక్షిణఅమెరికా, చిన్‌కాక్టి అర్జెంటీనా, పరాగ్వే, ఉరుగ్వే, బొలీవియా, బ్రెజిల్‌లోని పలుదేశాల్లో వెచ్చని ప్రాంతాల్లో మాత్రమే అరుదుగా లభిస్తుందని, దీనిని 2018 సంవత్సరంలో గుజరాత్ రాష్ట్రం నుంచి ఒక మిత్రుడు తనకు పంపించాడని, దీని మొక్క ఆకారం టెన్నిస్ బాల్‌సైజ్‌లో ఉండి గుండ్రనిఆకారం పోలిఉంటుందని రఘు తెలిపారు. ప్రతిఏడాది మేనెలలో పువ్వుపూసి వికసిస్తుందని ఈ సంవత్సరం ఉగాది రోజున పూయడంతో గ్రామస్తులుపెద్దసంఖ్యలో పుష్పాన్ని వీక్షించినట్లు తెలిపారు.

కిరాణంషాపులో అక్రమ మద్యం స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండకు చెందిన నంగనూరి చంద్రశే ఖర్ కిరాణంషాప్‌పేరుతో ఎటు వంటి ప్రభుత్వ అనుమతు లు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్నాడనే సమాచారం రావడంతో వెంటనే పర్వతగిరి ఎస్సై జి.వెంకన్న తన సిబ్బంది కలిసి కిరాణంషాప్ లో తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో సుమారు రూ.3907లు విలువ గల మద్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం సదరు వ్యక్తి పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది రాజు, రమణ, ఆశీర్వాదంలు ఉన్నారు.

కంఠమహేశ్వరునికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో కౌండిన్య గోత్ర గౌడ కుల సంఘం ఆరాధ్య దేవుడు శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవత, ఎల్లమ్మ తల్లికి కొప్పుల, గంగిరేణిగూడెం గ్రామాలకు చెందిన గౌడకులస్తులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు నిర్వహించి తాటిముంజలు, ఉగాది పచ్చడితో మొక్కులు సమర్పించుకున్నారు. పాడి పంటలతో, మోకు ముస్తాదులతో చల్లంగా చూడాలని వేడుకున్నారు. ప్రతిఏడాది ఉగాది పర్వదినాన కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గౌడ కులపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి, తెలంగాణ జాగతి జిల్లా నాయకులు ఎండి పాషా, నిజాంపల్లి మాజీ సర్పంచ్‌మారెల్లి బాబురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మైదం రవి, సుదర్శన్ రెడ్డి, జనార్ధన్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం డివిజన్ కార్యదర్శిగా వినయ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 20వ డివిజన్ కార్యదర్శిగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన జన్ను వినయ్ మంగళవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన తరాల సందీప్, బెడ ద వీరన్న ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. దళి తులను ఐక్యంచేసి వారి హక్కులు, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

బైరటిస్ రాళ్లను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



నవతెలంగాణ-గార్ల

బైరటిస్ రాళ్లను అక్రమంగా తరలిస్తే అటవీ శాఖ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రేంజ్ అధికారి బి.రమేష్ అన్నారు. మండలంలోని నగరం బీటు కొత్తపేట సెక్షన్ బయ్యారం రేంజ్ పరిధిలో ఉన్న బైరటీస్ తెల్లరాయిగుట్టను అటవీ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెటీరియల్ ను పరిశీలించి గతంలో ఒక లారీలో పట్టుకున్న మెటీరియల్, కొన్ని రోజుల క్రితం పట్టుకున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయించడం జరిగిందని చెప్పారు. బైరటిస్ రాళ్లను తరలిస్తున్ననట్లు కొంతమంది చేస్తున్న ఆరోపణ లు అవాస్తమని తెలిపారు. రాళ్ల తొలిగించకుండ ఇద్దరు బేస్ క్యాంపు వాచర్లను నియమించి రాత్రుళ్ళు, పగలు గస్తీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, బీట్ ఆఫీసర్ ను గార్ల ఏరియాలోనే ఉంచి ఎక్కడ స్మగ్లింగ్ జరగకుండా రాత్రి వేళలలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్తిని కాపాడవల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెల్ల రాయి గుట్టకు ఇరువైపులా ఉన్నటువంటి బాలాజీ తండా, నగరం, శేరిపురం వాసులు ఎవరైనా రాత్రి వేళలో శబ్దాలు, ట్రాక్టర్ వెళ్ళి నట్టు సౌండ్‌లు వస్తే 99497 26031 నెంబరుకు సమాచారం అందించాలని కోరారు.

కవులు నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

కవులు నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన పరిశోధన కేంద్రం నకు చెందిన రిటైర్డ్ వ్యవసాయ విస్తరణ అధికారి డి.వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బ్యాంక్ కాలనీ లోని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ కవులు సమాజంలోని సమస్యల పరిష్కారంకోస సాహిత్యం ద్వారా కృషి చేయాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేయడమే కవుల సామాజిక భాధ్యతగా పేర్కొన్నారు. కులం, మతం ఏవీ నవ సమాజ నిర్మాణానికి అడ్డు కావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జీవన వీణ రచయిత్రి సంకెపల్లి కీర్తనరెడ్డి ప్రసంగిస్తూ తల్లిదండ్రులు లేని అనాథలకు , దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులై బాధపడుతున్న వారికి సహాయం చేసినపుడు మాత్రమే మానవ జీవితానికి పరమార్థం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25మంది కవులు, రచయితలు పాల్గొని 'క్రోది నామ సంవత్సర ఉగాది'ని ఆహ్వానిస్తూ కవితాగానం చేయగాఅనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యకమంలో కెవిఆర్ నరసింహరెడ్డి, గుర్రం సత్యనారాయణ, శోభన్, గణేష్, వేణు, నీలం వెంకటేశ్వర్లు, శంకరా చారి ,రేణిగుంట్ల లక్ష్మికాంతారావు, అజీజ్‌ఖాన్, రాజేందర్, లింగంపల్లి దయానంద్, బొడ్డుపల్లి వీరస్వామి, వినోద్, శ్రీదేవీ, కవిత తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పవిత్ర రంజాన్ మాసం మొత్తం ఉపవాసాలు ఉండే దీక్ష నిర్వహించి పండుగ నిర్వహించుకుంటూ ముస్లింలకు సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య ఆధ్వర్యంలో రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. పట్టణంలోని 29వ వార్డుకౌన్సిలర్ సోమయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పండుగ పురస్క రించుకొని 35 కుటుంబాలకు కానుకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది రంజాన్ పండుగను పురస్కరించు కుని తనవార్డులోని ముస్లింలకు పండుగ కానుకలు పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఢిల్లీకి తరలిన నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుక చౌదరి రాజ్యసభ సభ్యురాలిగా 10న ఉదయం 11 గంటలకి పార్లమెంట్ భవనంలో ప్రమాణ స్వీకారం చేయనుండడంతో కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ కార్పొరేటర్ వడ్డబోయిన నంసింహరావు, నాయకులు వడ్లమూడి సురేష్, పోటులెనిన్, భూక్య భాషా నాయక్, గుర్రం శ్రీనివాస్, తమ్మినేని నాగేశ్వరరావు, బోడేపూడి రాజా, మానుకోండ శివరాజ్ ఉన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలో 54వ ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్‌గౌడ్ కేసముద్రం మండల అధ్యక్షుడు యశ్వంత్(చింటూ) ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమానికి అసెంబ్లీ జనరల్ సెక్రటరీ చందు, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార సాంప్రదాయాలు కొనసాగించాలి

- జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



గ్రామాల్లో ఆచార సాంప్రదాయాలు కొనసాగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాల ని గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్ అన్నారు మంగళవారం మండలంలోని పెద్ద మంగ్య తండాలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడి పండుగ గ్రామాల్లోని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మ వారి దీవెనలతో గ్రామ రైతులు పాడిపంటలతో చల్లాగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసి గుడిలోని ఎల్లమ్మ తల్లి కి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతల ప్రాముఖ్యత ఎంతో గొప్పదని ఆ సాంప్రదాయాన్ని కొనసాగించడం సంతోషం అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ , జాటోత్ శారదా రమేష్, బీఆర్ఎస్ ఎస్టీసెల్ మండల్ ఉపాధ్యక్షుడు జాటోత్ యాకేష్, యువజన విభా గం నాయకులు నలమాస సంపత్, దానం భరత్, శీల హరీష్‌లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ జడ్జి కుటుంబ
న్యాయస్థానం, ఖమ్మం
F. C. O. P NO 170/2023
బిట్వీన్ :
రెడ్డిమళ్ళ సాంబశివ ....వాది
మరియు
రెడ్డిమళ్ళ @ అన్నారపు సుస్మితా
.....ప్రతివాది
నోటీసు
టు,
రెడ్డిమళ్ళ @ అన్నారపు సుస్మిత భర్త: సాంబశివ, తండ్రి : అన్నారపు శ్రీనివాస్, వయస్సు :24సం:, వృత్తి : గృహిణి, నివాసం : ఇంటి నెం.1-36/1 అయోధ్యాపురం గ్రామం, గూడూరు మం॥, మహబూబాబాద్ జిల్లా.
పైన తెలిపిన వాది, ప్రతివాది అయిన మీపై విడాకుల మంజూరు కోరుతూ పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 23.4.2024న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ది. 23.4.2024న ఉ.గ. 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
// కోర్టు వారి అనుమతితో //
ఖమ్మం | యర్ర జ్ఞానేష్
ది. 8.4.2024 | న్యాయవాది, ఖమ్మం.

ఇసుక రవాణాలో అమలుకాని ప్రభుత్వ ఆదేశాలు



- ఇళ్ల నిర్మాణాలకు అడుగడుగునా అవాంతరాలు
- సహకరించని అధికారులు - చోద్యం చూస్తున్న పాలకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు ఆగిపోకూడదు అనే ఉద్దేశంతో ఫ్రీగా ఇంటి నిర్మాణాలకు ఇసుక తోలుకోవచ్చు అనే ఉద్దేశంతో గతనెల మార్చి23 ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక అధికారులు సహకరించడం లేదు ఇదేమిటని ప్రశ్నించిన వారికి జీవోజారీ చేసినప్పటికీ గైడ్ లైన్స్ రాలేదని ఇంటి నిర్మాణదారులను ఆఫీసులో చుట్టూ తిప్పించుకుంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఫ్రీఇసుక సంబంధించిన సర్కార్ ఆదేశాలిచ్చిన స్థానిక అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఇల్లు కట్టుకునే వ్యక్తి ఇసుక కావాలన్నా తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాల్సిందే లేదంటే ట్రాక్టర్ మరియు డ్రైవర్ యజమానులపై కేసులు నమోదు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కి ఎప్పటిలాగే ఇసుక దందా జోరుగా సాగుతుంది

అనుమతి కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

జిల్లా మరియు తొర్రూర్ డివిజన్‌లో ఆకేరు పాలేరు వాగులు ప్రవహిస్తున్నాయి. ఈ వాగుల్లో లోకల్ గా ఇసుక నిల్వలు ఉన్నాయి. అక్కడ నుండి ఇసుక తోలుకుంటామని ఇంటి నిర్మాణలు చేసేవారు పర్మిషన్ కోసం తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.అయినా అధికారులు పర్మిషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు..

బ్లాక్ లో ఇసుక దందా....

బహిరంగంగా ఇసుక ఒక ట్రాక్టర్ ట్రిప్పు సన్న ఇసుక 6000 చొప్పున వ్యాపారస్తులు బహిరంగంగా అమ్ముతున్నారు. దీంతో సామాన్యుడు ఇసుక కె లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఇంటి నిర్మాణాలు ఆపేస్తున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఫ్రీ ఇసుకకు ఆటంకాలు సృష్టించకుండా లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేసేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి : ఎండి యాకూబ్, సీపీఎం మండల కార్యదర్శి



రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణాలకు ఇసుక ఫ్రీగా సరఫరా చేయాలి గత మార్చి నెలలో ఇచ్చిన జీవోను అధికారులు అమలు చేయకుండా లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారు. ఇంటి నిర్మాణాలు చేసే వ్యక్తులు ఇసుక దొరకక చాలా ఇబ్బందులు పడుతూ కార్మికులు పనులు లేక పట్టణాలకు వలస వెళుతున్నారు. ఇంటినిర్మాణాలు చేసేవారు గోదావరి ఇసుక ఒక ట్రాక్టర్ ట్రిప్ కు రూ.6 వేల చొప్పున చెల్లించి ఇంటి నిర్మాణాలు చేయాలంటే భయపడుతున్నారు. లక్షలు వెచ్చించి ఇంటి నిర్మాణాలు చేసి అప్పుల పాలవుతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గతంలో ఇచ్చిన ఆదేశాలు అమలు అయ్యేవిధంగా చూడాలి.

ఘనంగా క్రోధి నామసంవత్సర ఉగాది వేడుకలు







నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉగాది పర్వదిన సందర్భంగా శ్రీరామ మందిరం శ్రీ సీతారాముల ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రావణం కార్యక్రమంలో ఎంపీ మాలోది కవిత ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ పూజారి గుడి రాధా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది పచ్చడి పంపిణీ చేసి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, కౌన్సిలర్లు నాయకులు మారినేని రఘు, మారినేని కిరణ్ పాల్గొన్నారు.

ఎన్నారై పేరెంట్స్ ఉగాది ఉత్సవాలు

ప్రవాస రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్, మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సర ఉగాది ఉత్సవాలు మంగళవారం మానుకోట లయన్స్ భవన్‌లో ఘనంగా జరిగాయి. తెలుగు సాంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన పూజారి ముడుంబై లక్ష్మీ నారాయణ స్వామి పూజాధికాలు నిర్వహించారు. క్రోధి నామ సంవత్సరంలో నక్షత్రం, రాశుల ప్రకారం జాతకాలు ఎలా ఉంటుందో పంచాంగ శ్రవణం గావించి ఆహూతులకు మూతిని పంచాంగాలు ఇచ్చి ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం ఉగాది పచ్చడి, ప్రసాదాలు ఆరగించారు. కార్యక్రమంలో భాగంగా ఉగాది నుంచి ఉగాది వరకు తెలుగులో తొలిసారిగా ముద్రించిన క్యాలెండర్లను ఇవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, డాక్టర్ పాల్వాయి సౌజన్య దంపతులు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, పరకాల రవీందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి సుధార్శన్ రెడ్డి, బి. విజయ్ సారధి రెడ్డి, నూకల బాలకష్టారెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, నాయిని ఉమాదేవి, ఎర్రంరెడ్డి రంగారెడ్డి, పులి రాంచంద్రారెడ్డి, పరకాల శ్రీదేవి, రూపురెడ్డి శ్రీలత, దేవుడి మదుసూధన్ రెడ్డి, ఆర్. సురేందర్ రెడ్డి, రజితాచంద్రాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిన్నారి ధరణి చేసిన భరతనాట్యం, రామలింగారెడ్డి వాఖ్యాణం అలరించింది. కార్యక్రమంలో పలువురిని ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉగాది సంబరాలు

తొర్రూరు : తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఉగాది సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డా, అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి చే గణింపబడిన శ్రీ చండీ పరమేశ్వరి పీఠం పంచాంగం, పంచాంగ డైరీ ఆవిష్కరణ చేసి అనంతరం ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ తెలుగు సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంట్లో సుఖసంతోషాలు పంపాలని, అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో...

డాక్టర్ కుందూరు గీత రాజేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే దేవదర్శనం చేసుకున్నారు. సాయంత్రం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పుర ప్రముఖులు పాల్గొన్నారు. వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు పాల్గొన్నారు.

మరిపెడలో పారిశుధ్య లోపంతో ప్రజల ఇబ్బందులు

- జాతీయ రహదారికి ఇరువైపులా చెత్తకుప్పలు
- అధికారుల పర్యవేక్షణ కరువు





నవతెలంగాణ-మరిపెడ

జాతీయ రహదారులపై పారిశుధ్య మూటలతో దర్శనమిస్తున్న వైనం మరిపెడ మున్సిపాలిటీలో నెలకొంది. పారిశుధ్యం లోపం కొట్టొచ్చినట్లుగా కనబడుతుంది. వరంగల్-ఖమ్మం 563 జాతీయ రహదారి, మహబూబాబాద్-సూర్యాపేట 365 జాతీయ రహదారులకు రెండువైపులా వ్యర్థ పదార్థాలు బస్తాసంచుల్లో కట్టి కుప్పలు కుప్పలుగా పడిఉంటున్నా మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటూ పట్టించుకోవడంలేదని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న తోళ్ల దుకాణాలు, మటన్ దుకాణాలు, చికెన్ షాపులు, ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిపాయ , బిర్యాని సెంటర్ , తదితర ఫాస్ట్ ఫుడ్, ఉండబడిన వ్యర్థపదార్థాలను సూర్యాపేట, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ నాలుగు దిక్కులతో పాటు కొండ సముద్రం చెరువు కట్టపై, మాకుల చెరువు, కట్టలపై ఇష్టం వచ్చిన రీతిలో పారిశుధ్యం పేరుకుపోయి ఉందన్నారు. రోడ్డు వెంటవెళ్లే వాహనదారులు ముక్కులు మూసుకొని వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిపెడ మున్సిపాలిటీలో కూన్య తండ దగ్గర డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినా కానీ ట్రాక్టర్ డ్రైవర్లు, దూరం వెళ్లలేక ఎక్కడపడితే అక్కడే వ్యర్థాలను వదులుతున్నట్లు పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ పారిశుధ్య పరిరక్షణ కోసం ట్రాక్టర్లు ఇతరవాహనాలలో వాడుతున్నట్లు లక్షల రూపాయలు డీజీలకు ఖర్చు చేస్తున్నట్టు చూపుతున్న పరిశుద్ధ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరికివారేయమునాతీరే అన్న చందంగా ఉందని పేర్కొంటున్నారు. ఉన్న వార్డు కౌన్సిలర్లు అంతా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే కావడం, అధికార పార్టీకి చెందిన వారు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అటు అధికారులను సిబ్బందిని దండించేవారు లేక ఇష్టారాజ్యంగా సాగుతున్నట్లు పలువురు వ్యాపారస్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మరిపెడ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఈ దుస్థితిని కట్టడి చేయాలని, అట్లాగే రోడ్డుకు నాలుగు దిక్కుల మూటల తో కుప్పలు కుప్పలుగా పడి ఉన్న పారిశుధ్యాన్ని తొలగించాలని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వైభవంగా కొండలమ్మ తల్లి జాతర మహోత్సవాలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సమీపంలో ఉన్న కాకతీయుల కాలం నాటి అద్భుత కట్టడం కొండలమ్మ దేవాలయం లో ఉగాది పండుగ సందర్భంగా జాతర మహోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, బయ్యారం, డోర్నకల్, కామేపల్లి, కారేపల్లి తదితర మండలాల కు చెందిన వందలాది మంది భక్తులు కొండలమ్మ తల్లి ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పురాతన కాలం నుండి వస్తున్న సాంప్రదాయాలను కొనసాగిస్తూ కోళ్ళ,మేక లను బలిచ్చారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాతర నిర్వహణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జీనత్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొండలమ్మ తల్లి ని దర్శించుకున్న ఎమ్మెల్యే ...

పినిరెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న కొండలమ్మ జాతర లో కొండలమ్మ తల్లి ని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, ఎంపిపి బట్టు



నాగరాజు,ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, పినిరెడ్డిగూడెం, గోపాలపురం మాజీ సర్పంచ్ లు నూనావత్ జ్యోతి నరసింహా నాయక్, భూక్య భారతీ తదితర ప్రముఖులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

3

జనగామ

బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

అక్రమంగా పశువుల తరలింపు.. వాహనం పట్టివేత

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

అక్రమంగా పశువులను తరలిస్తున్న ఓ వాహనాన్ని మంగళవారం బీజేపి నాయకులు సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. శివునిపల్లి ఫైర్ స్టేషన్ వద్ద బీజేపి ఆధ్వర్యంలో పట్టుకోవడం జరిగింది. ఈ క్రమంలో అనుమతులు లేకుండా టాటా గూడ్స్ వాహనంలో కరీంనగర్ నుంచి పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలోపసునూరి సందీప్ కుమార్, శరత్, కుమారస్వామి, సదానంద చారి, రమేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్టేట్ కాన్ఫరెన్స్ హాల్, గాంధీభవన్‌లో మంగళవారం ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం బల్మూరి వెంకట్ చేతుల మీదుగా అభిగౌడ్ మెమోంటో అందుకోవడం జరిగింది. ప్రజల మీద గౌరవం, సమాజం మీద ప్రేమ పెరగడానికి కారణం ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ విధి విధానాలే అని తెలిపారు.



నేడు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమావేశం

బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామలో నేడు జరిగే భువనగిరి పార్లమెంటు నియోజక వర్గ స్థాయి సమావేశం విజయవంతం చేద్దాం అని బీఆర్ఎస్ బచ్చన్నపేట మండలం కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్అన్నారు. మంగళశారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వరెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు ఉషోదయ ఫంక్షన్‌లో నిర్వహించే సమావేశానికి భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ పాల్గొంటున్నారని అన్నారు. జెడ్పిటిసి,ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ రైతు కోఆర్డినేటర్‌లు, గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా గోవర్ధన్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ చైర్మన్ గా రెండోసారి తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ ను ఎన్నుకున్నారు మంగళవారం శ్రీరామచంద్ర స్వామి ఆలయంలో పంచాంగ శ్రావణం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గోవర్ధన్ సేవలను గుర్తించి మరోసారి ఆయనే చైర్మన్ గా ఉండాలని గ్రామస్తులు రెండోసారి ఆయనకే బాధ్యతలు అప్పగించారు

కళాకారుడు కమ్ముల ప్రవీణ్‌కు ఉగాది పురస్కారం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పాత రుద్రారం గ్రామానికి చెందిన డప్పు వాయిద్య కళాకారుడు, గాయకుడు కమ్ముల ప్రవీణ్ కుమార్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురస్కాల్లో ప్రవీణ్ తన ప్రతిభను ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సేవా సమితి కార్యనిర్వాహకులు కొలుగురి సంజీవ్ రావు చేతులమీదుగా మెమోంటో, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన కవులు, కళాకారులు, ఆర్టిస్టులు, రచయితలతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యత కలిగిన వారికి ఉగాది పురస్కారాలు అందజేస్తున్నట్టుగా తెలిపారు. ఇందులో భాగంగానే శ్రీక్రోదినామ సంవత్సర ఉగాది ఉత్సవాల్లో ప్రతిభ కనబర్చిన వారికి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలని వేంకటేశ్వర పంక్షన్ హాల్లో ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ప్రవీణ్‌కు పురస్కారం రావడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా తెలుగు సంవత్సర వేడుకలు



బచ్చన్నపేట : బచ్చన్నపేట మండలంలోని బండ నగారం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో పూజారి జంగిలి ఆంజనేయులు గ్రామస్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ సంవత్సరం ఎర్ర పంటలు బాగా పండుతాయని, వర్షాకాలం సమృద్ధిగా వర్షాలు పడుతాయని అన్నారు. బంజేరు గ్రామంలో, హనుమాన్ గుడి ఆలయ పూజారి జంగిలి శ్రీరామ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడి ఆవరణలో పంచాంగ శ్రవణం వినిపించారు. కొల్ల నర్సిరెడ్డి, బండ నాగారం మాజీ సర్పంచ్ కవిత రాజనర్సయ్య, నిడికొండ సత్తయ్య, రా పెల్లి చక్రపాణి, సిద్దేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ ఆరేళ్ల భాస్కర్, ఇప్పశ్రీధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల కర్ణాకర్, జంగిలి స్వామి, జంగిలి మల్లేశం చిగుళ్ల రాములు, మీస సత్యనారాయణ, రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జనగామ

క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగువారి నూతన సంవత్సరం ప్రారంభంతో నూతన పంచాంగ పటమితో పాటు దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మంగళవారం జనగామ పట్టణంలోని 27 వార్డులో పాత బీటు బజార్‌లోని శ్రీరామనవమి పందిరి వద్ద గత 70 సంవత్సరాల నుండి శ్రీరామనవమి నవ రాత్రి ఉత్సవములు సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి లక్ష్మణ స్వామి ఆంజనేయస్వామి మండప ప్రవే శం జరిగింది. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, పోకల లింగయ్య, కౌన్సిలర్స్ సురేష్ రెడ్డి, దయాకర్, రామ్మోహన్, బి ఆర్ ఎస్ నాయకులు తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, యూత్ అధ్యక్షులు సందీప్, మండల యూత్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ మండలంలోని శామీర్ పేట గ్రామంలో ఎంపీపీ మేకల కళింగ రాజు గారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. గ్రామ అయ్యగారు పంచాంగం చదివి గ్రామస్థులకు వినిపించి ఉగాది పచ్చడి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కుల పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడి పంపిణీ

బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో ఉగాది పర్వదినాన శాలివాహన కులస్తులు రేణుక ఎల్లమ్మ గుడి ముందు పట్నం వేసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. శాలివాన సంఘం పెద్దలు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, నరేష్, నిడిగొండ సత్తయ్య, ఇజ్జగిరి పరుశరాములు, భాస్కర్, శ్రీనివాస్, నరసయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం : ఉగాది పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలుగు సంవత్సరాది నూతన సంవత్సర పంచాంగం శ్రవణ కార్యక్రమం నిర్వహించాఉరు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో వేద పండితులు ఉమనాదు శర్మ పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఎంపిటిసి భిక్షపతి, మాజీ సర్పంచ్ యాదయ్య, గ్రామస్థులు రాజు ,వెంకటేష్, సురేష్, లక్ష్మీనారాయణ, మల్లేశం, యాదగిరి, మోహన్, రవి, శేఖర్, రాములు, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్

నవతెలంగాణ- ములుగు

పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమేతంగా కలిసి రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్ అన్నారు. రంజాన్ పండుగ కానుకగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు, రంజాన్ సామగ్రిని అందజేశారు. రంజాన్ పండుగ రోజున పేదలు ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సామగ్రిని అందజేశారు. అనంతరం సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్ మాట్లాడుతూ ఇరుగు పొరుగును గౌరవించుకోడం లోనే సమాజ శాంతి దాగుందని, శాంతియుతంగా ఉంటూ సోదర భావంతో అందరు సమానత్వంతో మెలగాలని రమేష్ అన్నారు, పండుగలు అందరికీ సమానమేననే భావంతో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సామగ్రిని అందిస్తున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ బెతి సాయిరెడ్డి, సుభ్రాం, రాజ్ కుమార్, బన్నీ, ముస్లిం పెద్దలు ఎస్డి షేఖిల్, ఎండీ కుదుబొద్దిన్, ఎండి జహీర్, జాఫర్ పాషా, ఎస్డి ముభాషిర్, మహిళా సంఘాల లీడర్లు మాధవి లత, నీలాదేవి, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.





పలువురు బాధితులకు మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం జీవంతారావు పల్లి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలైన జకారం గ్రామానికి చెందిన గుగులోతు రవీందర్ ఎన్నిసార్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. మంగళవారం బాధితుడిని రాష్ట్ర పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే ములుగు మండలం పల్సబ్ పల్లి గ్రామానికి చెందిన శెట్టి విజయ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఎస్ఎస్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మంగళవారం బాధితురాలిని మంత్రి సీతక్క పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న కూతురు హైదారాబాద్ ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. మంత్రి వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రామకష్ణ తదితరులు ఉన్నారు.

గడ్డం వంశీని మెజార్టీతో గెలిపిస్తాం

నవతెలంగాణ-మహాదేవపూర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీ తో గెలిపించడానికి కృషి చేస్తానని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీను బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, సహాయ సహకారాలతో వంశీ కృష్ణ గెలుపు కోసం పాటుపడతామని అన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి గారిని గెలిపించుకున్నామని, స్వర్గీయ శ్రీపాదరావు హయాంలో స్వర్గీయ వెంకటస్వామి పార్లమెంట్ సభ్యునిగా , పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనేక అభివధి కార్యక్రమాలు ఎనలేని సేవ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.

ఉత్సాహంగా ఉగాది సంబరాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా ఉగాది పండుగ సంబరాలు మంగళవారం అంగరంవైభవంగా నిర్వహించారు. ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉగాది పర్వదిన శుభకృత్ నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి శ్రీక్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

పల్లెల లోగిళ్ళలో పచ్చదనం,రైతన్నలు ఏరువాక ప్రారంభించారు. ఆరు షడ్రుచులతో పచ్చడి, పిండి వంటకాలు, వేగువజామునే మహిళలు నిద్రలేచి తమ ఇంటి ఎదుట వాకిళ్ళు శుభ్రం చేసి రంగురంగుల ముగ్గు లతో అలంకరించారు. ప్రతి ఇంట్లో పచ్చని మామిడి తోరణాలు, రంగురంగుల పులదండలు వెల్లివి రిశాయి. పిల్లలు,పెద్దలు తెలుగు సాంప్రదాయం వెల్లివిరిచేలా తెలంగాణ సాంస్కతిని చాటేలా నూతన దుస్తులు ధరించి సందడి చేశారు. ఉదయం ప్రతి ఇంట్లో ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని ఆరగించారు. వేకువజామున పిల్లలు, పెద్దలు నువ్వుల నూనెతో తలంటుకొని స్నానాలు ఆచరించి కంకణాలు ధరించి కొత్త పాత్రలో కొంగొత్త మామిడి కాయలు,కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేప పూవు, ఉప్పు, కారంతో కలిసి నోరూరించే ఉగాది పచ్చడి తాగారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



రోడ్డుపైనే మురుగు...

- శివుని పల్లి కూరగాయల మార్కెట్ దారిలో..
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అటుగా ఎన్నో ఏళ్లుగా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల దుకాణాలు, చాయ్ కొట్టు, టిఫిన్ బండి నడుపుకుని జీవనం సాగిస్తున్నారు. అక్కడ రోడ్డుపై మురుగునీరు పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది ఎక్కడో మారుమూల పల్లెలో జరుగుతున్నది కాదు. సరిగ్గా మూతబడిన రైల్వే గేటు దారిలో స్వామి వివేకానంద చౌరస్తాలో జరుగుతున్నది. కొద్ది రోజులుగా మురుగు నీరు రోడ్డుపైకి వస్తున్నాయని గ్రామ పంచాయితీ అధికా రులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు తెలిపిన పట్ట నట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా విన కుండా పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని వాపోతు న్నారు. కొద్ది రోజుల క్రితం నుంచి వస్తున్న మురుగు నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. దీంతో దారి పొడవు నా మురుగు నిలిచి, దుర్వాసన వెదజల్లడంతో అటుగా ఉన్న దుకాణాలకు వెళ్ళే జనాలు బేజారెత్తి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. డ్రైనేజీ కాలువ సైతం కనుమరుగై, ఇండ్ల నుంచి వెళ్తున్న మురుగు కిందికి వెళ్లడానికి సరైన కాలువ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతుంది. అదే లైన్ లో ఉన్న ఓ ఇంట్లో నుంచి మురుగు బయటకు వస్తోందని ఆరో పణలు వస్తున్నాయి. అధికారులు తమ సమస్య పరిష్కారం కోసం కన్నెత్తి అయినా చూడడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతు న్నారు. సమస్యలు ఉత్పన్నమైనప్పుడు తీవ్ర దుర్వాసన నతో ఇబ్బందులు పడాల్సివస్తుందని పలువురు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ నగర్‌లో రోడ్లపై పారుతున్న మురుగునీటి సమస్యను పరిష్కరిం చాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని వారు పోతున్నారు.




ఇబ్బంది పడ్తున్నం



తాను కూరగాయల వ్యాపారం చేసుకుని జీవనోపాధి పొందుతున్నాను. కొద్ది రోజులుగా మురుగునీరంతా రోడ్లపైనే పారుతోంది. దీంతో కూరగాయలు కొనడానికి వచ్చే వారు ఇబ్బందులు పడి, ఇటుగా రావడం లేదు. అధికారులకు. లీడర్లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వ్యాపారం అటుంచితే ఎలాంటి రోగాలు వస్తాయోననే భయంతో వణికిపోతున్నాం.

– శ్రీనివాస్, కూరగాయల వ్యాపారి

డ్రేనేజీ సమస్యకి చర్యలు తీసుకుంటున్నాం




మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం, డ్రైనేజీ కాలువ మొత్తంగా మూసుకుపోవడంతో ఈ సమస్య వస్తుంది. సమస్య పరిష్కారం కోసం పనులు చేపట్టి, ఆ దిశగా రెండు, మూడు రోజుల్లోనే సజావుగా మురుగు సాగడానికి కాలువ మొత్తంగా క్లీన్ చేస్తాం. మిగతా వారు సహకరించాలి.

–శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి

మురుగు సమస్య నుంచి విముక్తి కలిగించాలి

మురుగు కాలువలా ప్రతీ రోజూ పారుతూ, మురికి గుంట వలె మారి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దుకాణానికి ఎదురుగా మురుగు నిలిచి ఉండటంతో అస్సలు దుకాణం వైపు ఎవ్వరూ రావడంలేదు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మాకు ఈ మురుగు సమస్య నుండి విముక్తి కల్పించాలి.



–చిలగాని రవి, వ్యాపారి

కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం క్రోధి నామ సంవత్సరం సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. దేవస్థాన ముఖ్య అర్చకులు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ వేద పండితులు వైకుంఠపాండా సుబ్రహ్మణ్య శర్మ, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఒక పక్క ఎన్నికల కోడ్, మరో పక్క మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధి లో ఇప్పలగడ్డ చెక్‌పోస్ట్, జెడ్‌పిహెచ్‌ఎస్ హై స్కూల్, మొద్దులగూడెం గ్రామ శివారు లో ప్రతి వాహనంను ఆపి క్షుణ్ణం గా సోదాలు చేశారు. వాహన దారుల వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అడ్డుకునేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు.

ఘనంగా ఉగాది వేడుకలు



ప్రజలు సుభిక్షంగా ఉండాలి : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాటారం మండలంలో ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముందుగా ప్రజలకు తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మంథని నియోజకవర్గ ప్రజలకు క్రోధి నామ శుభాకాంక్షలు తెలిపారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని మంగళవారం పంచాంగ శ్రవణంను ఆలయ అర్చకులు శ్రీ గోవర్ధన దుర్వాసుల ఆచార్యులు శ్రీనివాసా చార్యులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఆలయ చైర్మన్ తాళ్ల పల్లి గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచులు నాయకులు, ఎంపీటీసీలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రంగాపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు



తాడ్వాయి : మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఇర్పా వారి ఇలవేల్పు చిన్న సూర గుండయ్య వారి ఆధ్వర్యంలో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదినాన చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం వ్యవస్థాపకులు ఇర్ప వంశస్థులు, రంగాపూర్ మాజీ సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ, ఎస్ఆర్పి, కొండపర్తి ఉపాధ్యాయులు ఇర్ప నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రయాణికుల, బాటసారుల దాహార్తి తీర్చేందుకు కొత్త కొండలలో మంచినీటి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎక్కువగా దాహం వేసే వేసవికాలంలో కాబట్టి, వివిధ పనుల నిమిత్తం వచ్చే ఇతర గ్రామస్తులకు, పేదవారికి చలివేంద్రాలు ఉపకరిస్తాయని అన్నారు. చలివేంద్రాలను ఉపయోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ పెద్దలు ఇర్ప ఎర్రయ్య, సత్యం, యూత్ నాయకులు ఇరుప విష్ణు, శివకుమార్ దశరథం బాడ్స సత్యనారాయణ ఇర్ప రవి కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో

గణపురం : శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది క్రోధి నామ సంవత్సరం సందర్భంగా మంగళవారం సాయంత్రం వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు గోవర్ధన శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, స్థానికులు, శ్రీ రామ భజన మండలి సభ్యులు హాజరు కాగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల పెల్లి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా క్రోదినామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పస్రా రాంపూర్ గ్రామంలో రాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు డింగిరి రంగాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడిని ప్రజలందరికీ పంపిణీ చేశారు. అనంతరం వేద పండితులు రంగాచార్యులను సన్మానించారు. త్వరలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ కమిటీని ప్రకటించి కళ్యాణ పనులను ప్రారంభించారు.



తాడ్వాయి : తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి వారి గ్రామాలలో ఉన్న ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామ పురోహితులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. కాటాపూర్ గ్రామంలో గౌడ కులస్తులు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



చిట్యాల 'ప్రెస్ క్లబ్'లో..

నవతెలంగాణ-చిట్యాల

క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలు చిట్యాల ప్రెస్ క్లబ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. క్రోధి నామ సంవత్సర సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి రాము, చింతల మహేందర్, కోశాధికారి వెల్దండి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు చింతకింది శ్రీనివాస్, గజనాల మహేందర్ , పుల్ల రవితేజ, కోడెల సదానందం, సామల ధనంజయ, చింతల రాజశేఖర్, బోళ్ళ రాజేందర్, మోకిడి సతీష్, గుర్రం శంకర్ పోలీస్ కానిస్టేబుల్స్ సిద్ధార్థ, నవీన్ పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో.. ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా సుందరయ్య నగర్ లో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య ఆర్చ్ ముందు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు ముగ్గులు వేశారు. సుందరయ్యనగర్ లోని వారి నూతన గృహాలను అలరకరించి ఉగాది పచ్చడి చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, సోమ, మల్లారెడ్డి, అంబాల, మురళి, పల్లపు రాజు,మంచోజు, బ్రమ్మచారి, కొమ్ము, రాజు, ఊకే, ప్రభాకర్, ముల్కోజు శ్రీనివాసచారి, శ్రీరామోజు, సువర్ణ తిప్పర్తి, సరళ మసిక, ఝాన్సీ మసిక, రజిత సుశీల, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో..



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పాలకుర్తి రవీందర్ గౌడ్, పులి రవిగౌడ్ ఆధ్వర్యంలో తాటి వనంలో ఉన్న ఎల్లమ్మ కంఠమహేశ్వరుడు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్తాదార్ గడ్డం శ్రీధర్, కళ్ళు గీత కార్మిక సంఘం నాయకులు గుండు సదయ్య, గడ్డం రామయ్య పాలకుర్తి జగ్గయ్య బెల్లంకొండ నాగేష్, పాలకుర్తి బాబు, కలుగీత కార్మిక సంఘం నాయకులు మహిళలు, తదితరు లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపెల్లి పార్లమెంట్ టికెట్ అధిక జనాభా ఉన్న మాదిగలకు ఇవ్వకుండా తక్కువ జనాభా ఉన్న మాలలకు ఇవ్వడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 13 శాతం ఉన్న మాదిగలకు (80 లక్షలు మంది) 1 ఎంపీ సీటు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగ మాలల పార్టీగా మారిందన్నారు. మాదిగలను అణిచివేతకు గురి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ పాలనను ప్రోత్సహిస్తూ పెద్దపల్లి సీటు గడ్డం బ్రదర్స్ కొడుకు వెంకటస్వామి వారసుడు గడ్డం వంశీకి కేటాయించడం సరికాదన్నారు. ఒక కుటుంబానికి ఇప్పటికే రెండు ఎమ్మెల్యే పదవులు ఉన్నప్పటికీ మళ్లీ అదే కుటుంబానికి ఎంపీ టికెట్ ఇవ్వడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సమ్మయ్య మాదిగ,పులిగంటి రాములు మాదిగ,నారమల్ల నవీన్ మాదిగ, ఇందారపు సిద్దు మాదిగ,కేశారపు బాలయ్య మాదిగ, ఇందారపు మహేష్ మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో శ్రీపాద చౌక్ వద్ద మంగళవారం ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ 54 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో ఎన్ఎస్‌యూఐది కీలకపాత్ర అని తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్ ,సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్, మధ్యాహ్నం భోజనం ఇలా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ చేపట్టినవేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ-2లి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ షాహిన్ ఖాన్, సీనియర్ నాయకులు కోట సమ్మ య్య, నాగరాజు, తిరుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, అజస్ ఖాన్ సాంబయ్య, యూత్ కాంగ్రెస టౌన్ ప్రెసిడెంట్ నాయుమ్, తదితరులు పాల్గొన్నారు

ఉరేకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

తీవ్ర మనస్థాపానికి గురై ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి(సి) గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి నరసయ్య(55) రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి అనారోగ్య కారణాల రీత్యా తరచూ బాధపడేవాడు. ఈ క్రమంలో ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు భార్య రాజమణి ఉదయం బయటికి వచ్చి చూసేసరికి మామిడి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడు. హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న ఆమె కుమారుడు నాంపల్లి శ్రవణ్ కుమార్‌కు సమాచారం అందించగా గ్రామానికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

ఎడ్లబండి బోల్తా... మహిళ మృతి

నవతెలంంగాణ-మహాదేవపూర్



ప్రమాదవశాత్తు ఎడ్లబండి బోల్తాపడి మహిళ మృతిచెందిన సంఘటన మహదేవపూర్ మండలం రాపల్లి కోట ఫారెస్టులో మంగళశారం చోటు చేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాపల్లి కోటకు చెందిన కాట్రేవుల రాజక్క(51) తన భర్త లచ్చిమల్లుతో కలిసి గ్రామానికి ఆనుకొని ఉన్న అడవిలో పోయిలకట్టల కోసం వెళ్ళారు. ఎడ్లబండి లో కట్టెలు మోపు చేసుకుని తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో దారిలో ఉన్న ఒర్రె వద్ద ఎడ్ల బండి బోల్తా పడింది. దీంతో బండి పై కూర్చున్న రాజక్క తల బండకు తగలి ఎడ్లబండి కూడా ఆమె పై పడడంతో తీవ్ర గాయాలాలయ్యాయి. లచ్చిచ్చిమల్లు కు తీవ్ర గాయలై స్పృహ కోల్పోయి పడిపోయాడు. వారు రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆచూకి వెతకగా ఒర్రె వద్ద పడిపోయి ఉన్న వారిని గమనించి గ్రామస్తుల సహాయంతో మహదేవపూర్ సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే రాజక్క మృతిచెందింది. మృతురాలి కుమారుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.



సుందరయ్యనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామ సుందరయ్యనగర్ వాసులు ఇంటి పన్నులు చెల్లిస్తారని, తీసుకుని రసీదులు ఇచ్చి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సుందరయ్య కాలనీలో కాలనీవాసుల సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఏడాదిన్నరగా కాలనీవాసులు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని అన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ అధికారులు వెంటనే నివాస గృహాలను గుర్తించి నెంబర్ ఇస్తే ఇంటి పన్నులు చెల్లించేందుకు కాలనీ నివాసుల సిద్ధంగా ఉన్నారని అన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని గుర్తించగా, మోకాపై కాలనీవాసులు ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారని కలెక్టర్‌కు నివేదిక పంపామని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పలువురు కాలనీవాసులు శాశ్వత గృహాలను నిర్మించుకొని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారిని ఇప్పటివరకు గ్రామపంచాయతీ అధికారులు గుర్తించకపోవడం దురదృష్టకరమని అన్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన స్పందించట్లేదని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి పక్కా గృహాలు నిర్మించుకుని నివాసముంటున్న వారందరికి శాశ్వత నెంబర్లు ఇచ్చి అభివృద్ధి చేయాలని అన్నారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వంట సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నిరుపేద ముస్లింల కుటుంబాలకు రంజాన్ పండగ సందర్భంగా నిత్యావసర సరుకులను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పంపిణీ చేశారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, ముస్లిం మైనార్టీ పెద్దలు మహమ్మద్ అబ్దుల్ ఫాజిల్, మహమ్మద్ ఇర్ఫాన్, జామా మజీద్ అబ్బసియ మజీద్ ఉపాధ్యక్షులు అబిబ్, బిసి ఫోరం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్, మండల అధ్యక్షులుమహమ్మద్ అరిఫ్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, మస్కా శంకర్, బల్ల సంపత్, విజయగిరి అమ్ములు,అయిలి వర్షిత్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు మండలంలోని బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన మార్త స్వరూప శ్రీనివాస్ దంపతులు మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా దానా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీనివాస్ స్వరూప దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

సూరారం అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా జిల్లెల్ల నాగరాజుమాదిగ

నవతెలంగాణ-మహాదేవపూర్

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సూరారం గ్రామంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జిల్లేల నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షుడు లేల్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సోదరి రవి, సాగర్, కార్యదర్శిగా పోట్లపెల్లి రవికుమార్, కోశాధికారి దామరకంట నగేందర్, కమిటీ సభ్యులుగా రత్న సాంబ శివారెడ్డి, మందపల్లి వెంకటస్వామి, కోయ్యల రాజబాపు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ మహాదేవపూర్ మండల ఇన్‌చార్జీ తూడిచెర్ల దుర్గయ్య మాదిగ హాజరై మాట్లాడారు. అంబేద్కర్ జయంతి ని సూరారం గ్రామ చౌరస్తా లో అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొయ్యూర్ అడవుల్లో కార్చిచ్చు

కాలుతున్న అడవులు...కానరాని చర్యలు

వన్యప్రాణుల విలవిల

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ రేంజ్ పరిధిలోని మల్లారం, వళ్లెంకుంట బిట్ పరిధిలోగల అడవిలో అభయారణ్యంలో మంగళవారం రాత్రి నుంచి కార్చిచ్చు రగులుతుంది. విలువైన వన సంపద అగ్నికి ఆహుతవుతోంది.అడవిలోని పక్షి జాతులు, సరీసృపాలు,వన్యప్రాణులు భయంతో పరుగులు తీసున్నాయి. వేసివిలో అడవుల్లో అగ్గి రాజుకోకుండా చేపట్టే ఫైర్ లైన్ పనులు చేపట్టకపోడంతో కొయ్యూర్ అడవుల్లో కార్చిచ్చు రగులుతుందన్న అభిప్రాయం పలువురు నుంచి వ్యక్తమవుతోంది. ఇప్పల వద్ద మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుంచి నాగులమ్మ అడవుల్లో మంటలు చెలరేగుతున్న అటవీశాఖ అధికారులు మాత్రం ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

భూపాలపల్లి జిల్లా ఫారెస్ట్ డివిజన్ కొయ్యూర్ రేంజ్ పరిధిలో మొత్తం 14 వేల170 హెక్టార్ల, 35 వేశా ఎకరాల అటవీ భూమి విస్తరించి ఉంది. అడవులు కాలడానికి ముఖ్య కారణం తునికాకు సేకరణకు ముందు ప్రూనింగ్ కు బదులు అడవులను కాల్చుతుంటారనే ఆరోపణలున్నాయి.అలాగే అడవుల్లో తిరిగే వ్యక్తులు బీడీలు,సిగరెట్ లు తాగి వాటిని ఆర్పేయకుండానే పడవేయడం వలన రాలిన ఆకులకు అంటుకొని నెల వేప,దేవదారి,నల్లమద్ది వంటి గట్టి చెట్టుకు చెట్టుకు తాకడం వల్ల కూడా మంటలు వచ్చే అవకాశం ఉంది.

వన్యప్రాణులు విలవిల....

కొయ్యూర్ రేంజ్ పరిధిలో 14 వేల 170 హెక్టార్ల అటవిలో ఎక్కువగా కుందేళ్లు, దుప్పులు, కొండ గొర్రెలు, జింకలు, నక్కలు, అడవి పందులు, కోతులు, సర్పాలు ఉన్నాయి. అడవిలో మంటలు చెలరేగడంతో వన్యప్రాణులు విలవిల్లాడుతున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ ఏరియాలో అగ్ని ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించిన అటవీశాఖ అధికారులు నివారణ చర్యలను ఆయా బీట్ అధికారులకు అప్పగించారు. రహదారులకు ఇరువైపులా 5 ఫ్లేస్ 5 మీటర్ల వెడల్పుతో మూడు మీటర్ల మేర రాలిన ఆకులను పోగు చేసి కాల్చి వేయాలి. ఈ ఫైర్ లైన్ పనుల నిర్వహణ కోసం ప్రతి కిలో మీటర్ కు అటవీశాఖ రూ.2 వేలు ఖర్చు చేసేలా రేంజ్ కు ఏటా



రూ.లక్ష విడుదల చేస్తోంది. అయితే కొయ్యూర్ రేంజ్ కు ఈ సంవత్సరం నిధులు రానట్లుగా సమాచారం.

శాటిలైట్ ద్వారా పర్యవేక్షిస్తే మేలు...

కొయ్యూర్ అటవీప్రాంతంలో శాటిలైట్ ద్వారా నిఘా ఉంటే మేలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో ఎక్కడైనా మంటలు చెలరేగితే ఫారెస్ట్ సర్వే అఫ్ ఇండియా ఉపగ్రహాల ద్వారా గుర్తించడంతోపాటు ఇక్కడి అధికారులను అప్రమత్తం చేస్తే చాలా వరకు మంటలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంది.అలాగే ఫైర్ వాచర్లకు వాహనాలు మంటలను ఆర్పే పరికరాలను అందించడం ఫైర్ లైన్లను ఎప్పటికప్పుడు పరిశీలించడం వాచ్ టవర్ల ను పెట్టాల్సి ఉంది. వీటితోపాటు వేసవిలో తాత్కాలిక పద్ధతిలో ఫైర్ వాచర్లకు నియమించుకొని పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తే మేలు.

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు :చిట్యాలలో నర్రా వర్ధంతి సభ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయమని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాలలో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం చెరుపల్లి మాట్లాడుతూ.. నకిరేకల్ నియోజకవర్గంలో ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన రాఘవరెడ్డి ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. జీవితాంతం ప్రజల కోసమే పనిచేశారన్నారు. రాఘవరెడ్డి శిష్యుడిగా తాను ఎంతో గర్విస్తున్నానన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే రాఘవరెడ్డికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, నాయకులు శీలా రాజయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గుండాల యాదయ్య, చంద్రమౌళి, బొబ్బిలి వెంకటరెడ్డి, కొంపెల్లి రమేష్, నలపరాజు శేఖర్ పాల్గొన్నారు.

'చైతన్య సేద్యం' ఆదరించండి

- సర్క్యులేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన జూలకంటి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ, సకాలంలో సరైన సలహాలు, సూచనలు చేస్తున్న చైతన్య సేద్యం రైతుల మాసపత్రికను ఆదరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారంనాడిక్కడి జవహర్ నగర్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ పత్రిక సర్క్యులేషన్ ప్రోగ్రామ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోని ఆధునిక మార్పులను ఎప్పటికప్పుడు అందిస్తూ చైతన్య సేద్యం రైతులకు తోడుగా ఉంటుదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి చైతన్య సేద్యం మాస పత్రికను వెలువరిస్తున్నందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాలంటే స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలనీ, ప్రభుత్వ విధానాల ఫలితమే రైతు ఆత్మహత్యలని తెలిపారు. రైతులు తమ సమస్యలపై సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో చైతన్య సేద్యం ఎడిటర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు టి. కిషోర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికుమార్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

- టైరు పగిలి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు



నవతెలంగాణ-చైతన్యపురి

తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం ఖైరతాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన స్నేహితుడిని పరామర్శించిన అనంతరం ఆయన ఎల్బీనగర్‌లోని ఇంటికి కారులో బయల్దేరారు. అయితే మార్గమధ్యంలో కొత్తపేట రైతు బజార్ వద్ద కారు టైరు పగిలిపోయి ఊడిపోయింది. దాంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను, మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టింది. కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో రవికుమార్‌కు ఎలాంటి గాయాలూ కాలేదు. డ్రైవర్ ఖదీర్ స్వల్పంగా గాయపడ్డాడు.

వచ్చే ఐద్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- రాష్ట్రంలో తగ్గిన ఉష్ణోగ్రతలు..చల్లబడ్డ వాతావరణం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఐద్రోజుల పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గాయి. మంగళవారం రాష్ట్రంలో మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్లకల్‌లో అత్యధికంగా 1.05 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేమానులో అత్యధికంగా 40.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల పరిధిలో మాత్రం 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వచ్చే మూడు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు మరో రెండు, మూడు డిగ్రీల మేర తగ్గే అవకాశాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందనీ, గరిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

'మైనంపల్లి' మంత్రం పారేనా..?

కాంగ్రెస్ 'మల్కాజిగిరి' ఇన్‌చార్జిగా బాధ్యతలు
ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూడింటిపైన పట్టు
పార్టీ, సర్కార్ అండ.. కార్యకర్తలే బలం..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డి గెలుపు బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు అప్పగించింది. టీడీపీలో సీనియర్ నాయకుడిగా ఎదిగిన మైనంపల్లి బీఆర్ఎస్‌లో చేరడం, అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తాజాగా పార్టీ అధిష్టానం ఒక్కో నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జిని నియమించింది. ఈ నేపథ్యంలో సీనియర్ నాయకులు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సంబంధాలు ఎక్కువగా ఉన్న మైనంపల్లికి పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు కట్టబెట్టింది.

పోల్ మేనేజ్‌మెంట్.. ఆర్థిక వ్యవహారాలపై చర్చ..

మైనంపల్లికి పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఈ ఓటమికి ప్రధాన కారణం పోల్ మేనేజ్‌మెంట్‌తోపాటు ఆర్థిక వ్యవహార లోపమే అనే విమర్శలు ఉన్నాయి. అయితే, అప్పటితో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు వేరనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం, కార్యకర్తల బలం, భారీగా చేరికలు, సీనియర్ నాయకుడు మైనంపల్లి ఇన్‌చార్జిగా ఉండటం అభ్యర్థికి కలిసొచ్చే అంశాలని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నుంచి కుమారుడు పోటీ చేయడంతో ఆ భారం కూడా ఈయనపైనే పడింది. మల్కాజిగిరి గెలిచేస్తానన్న ధీమాతో పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈసారి అలాంటి లోపం లేకుండా పూర్తిగా మల్కాజిగిరిపైనే మైనంపల్లి దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఆ నేపథ్యంలోనే ఆయనకు బాధ్యతలు అప్పగించినట్టు తెలుస్తోంది. అయితే నిన్న మొన్నటి వరకు ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావే కొనసాగుతారని అందరూ భావించారు. దీంతో పోల్ మేనేజ్‌మెంట్‌తోపాటు ఆర్థిక వ్యవహారాలను ఆయన చూసుకుంటారు.. మనం ప్రచారం చేస్తే సరిపోతుందని పార్టీ క్యాడర్, సీనియర్ నాయకులు భావించారు. అనూహ్యంగా ఇన్‌చార్జి బాధ్యతలు మైనంపల్లి హనుమంతరావుకు అప్పగించడంతో పోల్ మేనేజ్‌మెంట్, ఆర్థిక వ్యవహారం అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో పోల్‌మేనేజ్‌మెంట్ సరిగా లేదనీ, ఆర్థిక వ్యవహారాలు కూడా సక్రమంగా జరగకపోవడంతోనే మైనంపల్లి ఓటమి పాలయ్యారనే అపవాదు ఉంది. కాంగ్రెస్ పార్టీలో పోల్ మేనేజ్‌మెంట్, ఆర్థిక వ్యవహారాలను స్వయంగా ఆయనే చూసుకుంటారా..? లేక అభ్యర్థి తరపు వారు హ్యాండిల్ చేస్తారా..? లేక నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు అప్పగిస్తారా..? అనే అంశాలు చర్చనీయాంశమవుతున్నాయి.

మూడింటిలో పరిచయమే..

సునితా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన మైనంపల్లి హనుమంతరావుకు అనుకూల, ప్రతికూల పరిస్థితులపై రాజకీయ చర్చ మొదలైంది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోకవర్గాలు ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సుపరిచితుడిగా ఎదిగిన మైనంపల్లికి.. ఆ జిల్లా పరిధిలోని మేడ్చల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో క్యాడర్, లీడర్లు ఉన్నారు. కార్యకర్తలను సమన్వయం చేయడం, కాంగ్రెస్‌కు మెజార్టీ ఓట్లు సాధించడం సులభమేనని అనుచరులు అంటున్నారు. మిగిలిన నియోజకవర్గాలైన ఉప్పల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, కూకట్‌పల్లిలో మైనంపల్లికి పెద్దగా పరిచయం ఉన్న నాయకులు లేకున్నా కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం ఉంది.



ఈ నాలుగు ప్రాంతాలపై ఆయనకు పట్టు లేకపోవడంతో నాయకులను సమన్వయం చేసుకోవడంలో కాస్త ఇబ్బంది పడే అవకాశం ఉంది. కాగా.. ఏడు నియోజకవర్గాల్లో ఒక్కరూ కాంగ్రెస్ ఎమ్మెల్యే లేరు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సునితా మహేందర్‌రెడ్డిని గెలిపించాలంటే చెమటోడ్చక తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు.

చేరికలతో మరింత బలం..

మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. 2018 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి. అయినా అప్పటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటి, రెండు స్థానాలు మినహా మిగతా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు.

ఈ సమీకరణాలకు సిట్టింగ్ ఎంపీ రేవంత్‌రెడ్డి సీఎం కావడం, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం తోడు కావడంతో గెలుపు సాధ్యమే అని పార్టీ శ్రేణులు లెక్కలేసుకుంటున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోకి చేరికలు పెరిగాయి. పేరున్న నాయకులతోపాటు సెకండ్ క్యాడర్, మేయర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, మండల, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అధికార పార్టీలో చేరిపోయారు. బోడుప్పల్‌కు చెందిన 10 మందికిపైగా కార్పొరేటర్లు, నిజాంపేట మేయర్ నీలా గోపాల్‌రెడ్డి దంపతులు, కీసర ఎంపీపీతోపాటు మరికొందరు ఇటీవలే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన కూన శ్రీశైలంగౌడ్ సైతం అధికార పార్టీలో చేరడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుపై జోరుగా చర్చ నడుస్తోంది. ఇలాంటి తరుణంలో మల్కాజిగిరిలో 'మైనంపల్లి' మంత్రం పారుతుందో..? లేదో..? తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే..!.

కూల్ డ్రింక్స్‌ను నిషేధించాలి

- పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగాలి : మాజీ వీసీ ప్రొ. ఎస్వీ సత్యనారాయణ, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కోయ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఓయూ

దేశ ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న శీతల పానీయాలను నిషేధించాలని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఎవరికి వారే హానికరమైన కూల్ డ్రింక్స్‌ను బహిష్కరించాలని సూచించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేటు వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆరోగ్యానికి శీతల పానీయాల రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్నారు. పురుగుల మందుల తయారీలో వాడే రసాయనాలతో కూల్ డ్రింక్స్ తయారు చేస్తున్నారని చెప్పారు. వాటిని తాగితే ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. గ్రామాల్లోనూ తాగునీరు లేకున్నా శీతల పానీయాలు మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నామని వాపోయారు. కూల్ డ్రింక్స్ కన్నా ప్రకృతి సిద్ధ పానీయాలు ఎంతో మేలన్నారు. ప్రతి ఒక్కరూ కూల్ డ్రింక్స్ కాకుండా సహజ పానీయాలైన కొబ్బరి నీళ్ల, చెరుకజూ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అందరూ కలిసి ఒకచోట చేరి పండుగలు జరుపుకోవడం వల్ల మానవ సంబంధాలు మెరుగుపడతాయని చెప్పారు. నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీ పెరిగి ప్రపంచమంతా కుగ్రామంగా మారినా ప్రజలు మాత్రం ఒంటరి వారయ్యారని, సెల్ ఫోన్స్ మనుషులను ఏకాకిలను చేస్తున్నాయని చెప్పారు.జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోయ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. కూల్ డ్రింక్స్ వల్ల ఎలాంటి ఉపయోగాలూ లేవన్నారు. కూల్ డ్రింక్స్ పేరుతో కంపెనీలు వేల కోట్ల వ్యాపారాన్ని చేస్తున్నాయని, కానీ ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదన్నారు. లాభాలు పెంచుకునేందుకు కంపెనీలు సినిమా తారలతో వ్యాపార ప్రకటనలు ఇచ్చి అసత్య ప్రచారాలు ముమ్మరం చేస్తున్నాయని తెలిపారు. కోలా కంపెనీలకు లాభాలు తప్ప ప్రజల ఆరోగ్యం పట్టదన్నారు. అలాగే దేశంలో నీటిని ఈ కంపెనీలు విచ్చలవిడిగా వినియోగించుకుంటూ నీటి ఎద్దడికి కారణం అవుతున్నాయని చెప్పారు. మన దేశంలో కూల్ డ్రింక్స్‌లో అధిక శాతం ఫెర్టీసైడ్స్ కలుపుతున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా జేవీవీ ఇలా కూల్ డ్రింక్స్ అనర్థాలపై అవగాహన కల్పిస్తూ.. ఉగాది రోజున పచ్చడిని పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ఒవ్ పురస్కరించుకుని మంగళవారం జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేటు వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆరోగ్యానికి శీతల పానీయాల రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్నారు. పురుగుల మందుల తయారీలో వాడే రసాయనాలతో కూల్ డ్రింక్స్ తయారు చేస్తున్నారని చెప్పారు. వాటిని తాగితే ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. గ్రామాల్లోనూ తాగునీరు లేకున్నా శీతల పానీయాలు మాత్రం పుష్కలంగా దొరుకు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చు కుంటు న్నామని వాపోయారు. కూల్ డ్రింక్స్ కన్నా ప్రకృతి సిద్ధ పానీయాలు ఎంతో మేలన్నారు. ప్రతి ఒక్కరూ కూల్ డ్రింక్స్ కాకుండా సహజ పానీయాలైన కొబ్బరి నీళ్ల, చెరుక

ప్రకృతి పానీయాలు ఆరోగ్యానికి మేలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

- గడియారం సెంటర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

ప్రకృతిలో లభించే పానీయాల వల్ల ఆరోగ్యాలకు ఎంతో మేలు జరుగుతుందని, కృత్రిమ పానీయాల వల్ల ఆరోగ్యాలు పాడవుతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో 'హానికరమైన కృత్రిమ పానియాలు మానేద్దాం- ప్రకృతి పానియాలు సేవిద్దాం' అనే నినాదంతో టీఎస్‌యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతిలో జరిగే మార్పులను ఉగాది పండుగ సూచిస్తుందన్నారు. ఉగాది పచ్చడిలో ఉండే షడ్రుచులకు సంబంధించిన పదార్థాలు మానవ ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. కార్పోరేట్ శక్తుల లాభాలను పెంచేందుకే సీతల పానీయాలు వచ్చాయని, వాటిని తాగడం వల్ల అనారోగ్యమే తప్ప లాభం లేదని అన్నారు. మహేష్‌బాబు లాంటి సినిమా హీరోలు శీతల పానీయాల అడ్వర్టైజ్‌మెంట్‌లు ఇస్తూ యువతను పెడదారి పట్టిస్తున్నారని, అలాంటివారు నిజంగా హీరోలేనా సమాజానికి నిజమైన విలన్స్‌గా భావించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా పదేండ్లుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వారిని అభినందిస్తున్నట్టు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కమిటీలు సమాజానికి మేలుకోరే ఇలాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. శీతల పానియాలు తయారు చేసే కంపెనీలకు ప్రభుత్వాలు ఇబ్బడి ముబ్బడిగా రాయతీలు కల్పిస్తున్నాయని, ఆ రాయితీలను రద్దు చేయాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. శాస్త్రీయ ఆలోచనతోనే సమాజం ముందుకు పోతుందని, శాస్త్రీయ వైఖరులను అలవర్చుకునే యువత తమ భవిష్యత్‌ను ఉజ్వలంగా మలుచు కోగలుగుతుందని చెప్పారు. బహుళ జాతీయ సంస్థలు తమ స్వప్రయోజనాల కోసం మార్కెట్లోకి విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న శీతల పానీయాలను తాగొద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సుమారు 800 మంది ప్రజలు ఉగాది పచ్చడి సేవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జీవీవీ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జేవీవీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.అరుణ, గేర నర్సింహ, నలపరాజు వెంకన్న, మురళయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, వీఓ టి.భానుప్రసాద్, రవి, సైదులు పాల్గొన్నారు.

మే 13న ఓటేయండి.. ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తించండి

- తెలంగాణలో పాడిపంటలు బాగా పండాలి
- తెలుగు భాష అందమైనది..నృత్యకీర్తనలు గొప్పవి
- రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు : రాజ్‌భవన్ ఉగాది వేడుకల్లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజాస్వామ్య బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. తెలుగు భాష అందమైనదనీ, తెలుగులోని నృత్యకీర్తనలు ప్రపంచంలోనే పేరొందినవని కొనియాడారు. రాష్ట్రంలో పాడి పంటలు బాగా పండాలనీ, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఉగాది వేడుకలను పురస్కరించుకుని పంచాంగ పఠనం నిర్వహించారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు శాస్త్రీయ, బంజారా నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరధే, రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, గవర్నర్ కార్యదర్శి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణ మరింత దూకుడుగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. మన దేశం అన్ని రంగాల్లో స్వదేశీ ఉత్పత్తులతో ముందుకు వెళ్తున్నదని చెప్పారు. జ్యోతిష్య అంచనాలు ఏమైనప్పటికీ నిరంతర ప్రయత్నాలు, నిబద్ధత, పట్టుదలతో అభ్యుదయ సమాజ నిర్మాణం అనే కలను సాకారం చేసుకోగలుగుతామనేది దృఢ విశ్వాసం తనకున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది పచ్చడి ఆరు రుచులను కలగలుపుకుని పోయినట్టు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో వచ్చే కష్టాలను దృఢ సంకల్పంతో ఎదుర్కొని ముందుకెళ్లాలని సూచించారు. అరవై సంవత్సరాల కాలచక్రంలో క్రోధి ముప్పై ఏడవదనీ, ఈ సంఖ్య శుభసూచికమని చెప్పారు. దేశం సర్వతోముఖాభివృద్ధి, పురోగతి, స్వావలంబన కోసం ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నానన్నారు. దేశీయ పరిశోధనలు, ఆవిష్కరణలు, అధిక ఉత్పత్తుల సంస్కృతిని ప్రోత్సహిద్దామని పిలుపునిచ్చారు. జీవితంలో మనం అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ, మన ప్రయత్నాలపై విశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

దుబాయ్‌లో మరపురాని అనుభవాలతో ఈద్‌ను జరుపుకోండి!

నవతెలంగాణ-హైదరాబాద్

రంజాన్ ముగింపును సూచించే పండుగ, ఈద్ అల్-ఫితర్. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు సంతోషకరమైన వేడుక. దుబాయ్‌లో, ఈ పండుగను, సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేసి నిజంగా మరపురాని అనుభూతిని సృష్టించే రీతిలో జరుపుకోవచ్చు. గ్లోబల్ ఫ్లేవర్‌లను ఆస్వాదించడం నుండి ఆశ్చర్యపరిచే నిర్మాణ అద్భుతాలను వీక్షించటం వరకు, దుబాయ్‌లో ఈద్ వేడుకలను నిజంగా ప్రత్యేకంగా చేయడానికి అనేక అంశాలు ఉన్నాయి. డిస్ట్రిక్ట్‌లో ప్రపంచ రుచులను ఆస్వాదించండి ఫ్యూజన్ రుచులు పునర్నిర్వచించే రీతిలో డిస్ట్రిక్ట్‌లో వంటల అద్భుతాలను ఆస్వాదించండి. జుమేరా యొక్క వాస్ల్ 51, ఈద్ వేడుకల యొక్క నిజమైన సారాన్ని ఆస్వాదించడానికి అత్యుత్తమ గమ్యస్థానంగా మారుతుంది. దుబాయ్‌లోని అత్యుత్తమ బక్లావా కేఫ్ బటీల్‌లో రుచి చూడండి కేఫ్ బటీల్‌లోని సాంప్రదాయ బక్లావా యొక్క అద్భుతమైన రుచులకు ఆస్వాదించండి.

రష్మికతో పోటీ గ్రాండ్ ఫైనల్‌ను నిర్వహించిన టాటా టీ చక్ర గోల్డ్

నవతెలంగాణ-హైదరాబాద్

దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్, ప్రతి సిప్‌లోనూ దాని మహోన్నత రుచిని వేడుక జరుపుకుంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీని ఈ రోజు బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న సమక్షంలో ముగించింది. "సువర్ణ అవకాశం" కార్యక్రమం, ఇంగ్లీషులో "గోల్డెన్ ఆపర్చునిటీ"గా అనువదించే ఈ పోటీ, కేవలం టీ వేడుక మాత్రమే కాదుటీ ఇది అద్వితీయమైన క్షణాలు, ఆహ్లాదకరమైన రుచులు మరియు ఊహించని రివార్డ్‌ల యొక్క సంపూర్ణ సమ్మేళనంగా ఆనందాన్ని అందిస్తుంది.

పెంపుడు జంతువులకు వైద్య బీమా

- హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో వెల్లడి

ముబయి: పెంపుడు జంతువులకు వైద్య బీమాను అందిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో తెలిపింది. వాటి సంరక్షణకు వైద్య పరీక్షల నుంచి శస్త్రచికిత్సలు, ఔషధాలను అందించే సమగ్ర బీమా పథకం 'పాస్ ఎన్ క్లాస్'ను ప్రారంభించినట్లు పేర్కొంది. ఏప్రిల్ 11న జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవానికి ముందస్తుగానే ఈ పత్యేకమైన ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. దేశంలో పెంపుడు జంతువుల సంరక్షణ మార్కెట్ ఏటా 13 శాతం పైగా పెరుగుతోందని అంచనా వేసింది.

రైతులకు ఇబ్బందులు రానియ్యం

- గజ్వేల్ రైతులకు మంత్రి కోమటిరెడ్డి హామీ
- ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంటు మార్చాలంటూ బాధితుల మొర



నవతెలంగాణ-హైదరాబాద్

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్‌ఆర్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన దాదాపు 500 మంది రైతులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. పీర్లాపల్లి, ఇటిక్యాల, లింగారెడ్డిపల్లి, ఆలీరాజ్‌పేట్, నర్సన్నపేట, చేబర్తి, పాతూరు, మక్తామాసాన్‌పల్లి, సామలపల్లి, నెంటూర్, బంగ్లవెంకటాపూర్, బేగంపేట్, ఎల్కంటి గ్రామాలకు చెందిన రైతులకు ఇటీవల ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణ భూసేకరణకు నోటీసులు వచ్చాయన్నారు. అయితే తాము ఇప్పటికే మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో భూనిర్వాసితులం అయ్యామని తెలిపారు.

మళ్లీ తమకు మిగిలిన కొద్దిపాటి భూములు ఆర్‌ఆర్‌ఆర్‌లో పోతే తాము జీవనాధారం కోల్పోతామంటూ బాధితులు మంత్రి దష్టికి తీసుకువచ్చారు. మా పరిస్థితిని మానవతా ధక్పథంతో పరిశీలించి ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చేందుకు చొరవచూపాలని మంత్రి కోమటిరెడ్డిని కోరారు. రైతులతో సుదీర్ఘంగా మాట్లాడిన మంత్రి వారి సాధకబాధకాలను తెలుసుకుని, తాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆందోళన చెందవద్దని రైతులకు ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాల వలన రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలా ఒంటెద్దు పోకడలు పోకుండా.. ప్రజాస్వామ్యయుతంగా రైతుల సమస్యలను తీర్చుతూనే రాష్ట్ర అభివద్ధికి పాటుపడతామని చెప్పారు.